teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 15 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 17 జూన్ 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## విడుదలైన ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు




హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు సోమవారం విడుదలైన విషయం తెలిసిందే. గత నెల(మే) 22 తేదీ నుంచి 29 వరకు ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించారు. ఈ క్రమంలో సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో ఫస్టియర్‌లో 67.4, సెకండియర్‌లో 50.82 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలురు 61.75శాతం మంది, బాలికలు 73.88శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. నేటి (జూన్ 17) నుంచి 23వ తేదీ వరకు తెలంగాణ ఇంటర్ బోర్డు అధికారిక వెబ్ సైట్ https://tgbie.cgg.gov.in లో రీకౌంటింగ్, ఆన్సర్ బుక్ స్కాన్డ్ కాపీ అండ్ వెరిఫికేషన్ కోసం అప్లై చేసుకోవచ్చని విద్యాశాఖ అధికారులు తెలిపారు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు 100, ఆన్సర్ బుక్ స్కాన్డ్ కాపీ అండ్ వెరిఫికేషన్ కోసం పేపర్‌కు రూ.600 చెల్లించాలి.



# జనగణనకు జయహో

### రెండు దశల్లో 16వ జనాభా లెక్కలు

### 2026 అక్టోబర్ 1 నుండి జరగనున్న గణన

దేశంలో జనగణనకు సంబంధించి సోమవా రం కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికే షన్‌ను విడుదల చేసింది. మొత్తం గా రెండు దశల్లో జరగబోయే ఈ జ నగణన 2026 అక్టోబర్ 1న ప్రారం భమై మార్చ్ 1, 2027న ముగియ బోతోంది. ఈ మేరకు కేంద్ర హెూంశా ఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ ను విడుదల చేసింది.



02

# విడుదలైన రైతు భరోసా నిధులు

### విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం ప్రవేశ పెట్టిన రైతు భరోసా నిధులు సోమవారం సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ లో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి వివిధ జిల్లాలకు చెందిన రైతులతో ముఖాముఖి ప్రోగ్రాం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి బటన్ నొక్కి రైతు భరోసా

## 18 నెలల పాలనలో కేటీఆర్‌పై 14 కేసులు

### కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతునన్నారు

### కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు



హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి 18 నెలల పాలనలో కేటీఆర్‌పై 14 కేసులు పెట్టారని ఆరోపించారు. కేటీఆర్ ఏసీబీ విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన

మిగతా 2 లో



02

## ప్రధానికి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం

గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ III ప్రదానం



## తిరుమల దర్శనాలు కోటా షెడ్యూల్ విడుదల

తెలంగాణ బ్యూరో, జూన్ 16 (తీన్మార్ న్యూస్): సెప్టెంబర్ నెలకు సంబంధించి తిరుమల వేంకటేశ్వరస్వామి వివిధ దర్శనాలు, గదుల కోటా షెడ్యూల్ వివరాలను టీటీడీ సోమవారం విడుదల చేసింది. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సెప్టెంబర్ నెల కోటాను ఈనెల 18న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో (Online ) విడుదల చేయనున్నామని వెల్లడించింది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం జూన్ 20న

మిగతా 2 లో

## ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో విచారణ హాజరైన కేటీఆర్

### 60 ప్రశ్నలను ఏసీబీ సంధించినట్లు సమాచారం




హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచారణ హాజరయ్యారు.

మిగతా 2 లో



## కిషన్ రెడ్డి ఇంటి ఎదుట ధర్నా చేయాలి

### బీజేపీ నాయకుల ధర్నాపై స్పందించిన మంత్రి పొన్నం

హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు కార్యకర్తల ధర్నా పై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ధర్నా ఇక్కడ కాదు చేయాల్సింది. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఇంటి ఎదుట ధర్నా చేయాలన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో రాజకీయాలు వద్దు. నగర అభివృద్ధి తమ

మిగతా 2 లో



02

## ఆనాటి ప్రాజెక్టు లక్ష్యం....

గ్రామీణ ప్రాంత మహిళల ఆర్థికాభివృద్ధిని సాధించడమే



02

## చేతులు కాలినాక ఆకులు పట్టిన చందంగా ప్రభుత్వం తీరు

విమర్శించిన మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్




## కరోనా ప్రొటోకాల్స్‌ను ప్రజలకు మళ్లీ గుర్తు చేయాలి

కరోనా పాజిటివ్ నేపథ్యంలో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సూచనలు

02

## మంత్రి పొంగులేటి ప్రకటనలపై స్పందించిన టీపీసీసీ అధ్యక్షుడు

ఎన్నికలపై వ్యాఖ్యలను తప్పుబట్టిన టీపీసీసీ అధ్యక్షుడు

దీనిపై ముందస్తు ప్రకటనలు చేయడం సరికాదని విమర్శ

02





02

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి హైకోర్టులో భారీ ఊరట

ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసును కొట్టివేసిన హైకోర్టు

# జనగణనకు జయహో

## రెండు దశల్లో 16వ జనాభా లెక్కలు.. 2026 అక్టోబర్ 1 నుండి జరగనున్న గణన

న్యూ ఢిల్లీ, జూన్ 16 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం సోమవారం జనాభా గణనను నిర్వహించడానికి నోటిఫికేషన్ జారీ చేసింది. హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతం మరియు జమ్మూ కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం మరియు హిమాచల్ ప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్ రాష్ట్రాల మంచుతో కప్పబడిన నాన్-సింక్రొనస్ ప్రాంతాలు మినహా, జనాభా గణనకు సూచన తేదీ 2027 మార్చి 1 అవుతుంది. ఈ ప్రాంతాలకు, సూచన తేదీ 2026 అక్టోబర్ 1 అవుతుంది. జనాభా గణన రెండు దశల్లో నిర్వహించబడుతుంది. మొదటి దశ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్, దీనిలో ప్రతి ఇంటి నివాస పరిస్థితులు, ఆస్తులు మరియు సౌకర్యాలను సేకరిస్తారు. రెండవ దశలో జనాభా గణనలో, ప్రతి ఇంటిలోని ప్రతి వ్యక్తి యొక్క జనాభా, సామాజిక-ఆర్థిక, సాంస్కృతిక మరియు ఇతర వివరాలను సేకరిస్తారు. ఈ జనాభా గణనలో, కుల గణన కూడా జరుగుతుంది. జనాభా గణన కార్యకలాపాల కోసం, దాదాపు 34 లక్షల మంది గణనదారులు మరియు పర్యవేక్షకులు మరియు దాదాపు 1.3 లక్షల మంది జనాభా గణన కార్యకర్తలను నియమిస్తారు. తదుపరి జనాభా గణనను మొబైల్ అప్లికేషన్‌లను ఉపయోగించి డిజిటల్ మార్గాల ద్వారా నిర్వహిస్తారు. స్వీయ గణన సదుపాయం కూడా ప్రజలకు అందుబాటులో ఉంచబడుతుంది. సేకరణ, ప్రసారం మరియు నిల్వ సమయంలో డేటా భద్రతను నిర్ధారించడానికి చాలా కఠినమైన డేటా భద్రతా చర్యలు అమలులో ఉంచబడతాయి. ఈ జనాభా గణన ప్రారంభమైనప్పటి నుండి 16వ జాతీయ జనాభా గణన మరియు భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి ఎనిమిదవది.




## చేతులు కాలినాక ఆకులు పట్టిన చందంగా ఉంది ప్రభుత్వం తీరు

హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): చేతులు కాలినాక ఆకులు పట్టిన చందంగా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వ తీరు అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల భవితవ్యం సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రశ్నార్థకంగా మారడం అత్యంత శోచనీయమని ఆందోళన చెందారు. 26 మెడికల్ కాలేజీల్లో సౌకర్యాలు, వసతులు నిబంధనలకు అనుగుణంగా లేవని, ఈనెల 18న హెల్త్ సెక్రటరీ, డీఎంఈ ఎన్ఎంసీ ముందు ప్రత్యక్షంగా హాజరుకావాలని తాఖీదులు ఇవ్వడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని విమర్శించారు. ఇంత ముఖ్యమైన విషయంపై ఆలస్యంగా మేల్కొన్న సీఎం నేడు కమిటీ వేయడం హాస్యాస్పదమన్నారు.

పరిపాలన గాలికి వదిలేసి ప్రతీకార రాజకీయాలు చేస్తున్న రేవంత్‌రెడ్డి గారూ 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో చదువుతున్న వందల మంది విద్యార్థుల భవిష్యత్తుకు ఎవరు భరోసా? అని ప్రశ్నించారు. మీ పరిపాలన వైఫల్యం మెడికల్ విద్యార్థులకు శాపంగా మారుతోందని పేర్కొన్నారు. ఎన్ఎంసీ రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన లేఖను మీకు పంపిస్తున్నాను. ఇప్పటికైనా కళ్ళు తెరిచి 26 మెడికల్ కాలేజీల భవితవ్యాన్ని కాపాడాలని సూచించారు. తక్షణమే మెడికల్ కళాశాలలకు కావాల్సిన నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంతో శ్రమించి డాక్టర్ కావాలనే కలను సాకారం చేసుకునే విద్యార్థుల జీవితాలను నిలబెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఎన్ఎంసీ నిబంధనలు పాటించని 26 కళాశాలలు ఖమ్మం, సంగారెడ్డి, మహబూబ్ నగర్, సూర్యాపేట, వరంగల్ (కాకతీయ మెడికల్ కాలేజీ), భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, రామగుండం, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కరీంనగర్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మెదక్, ములుగు, నాగర్ కర్నూల్, నల్లగొండ, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, జగిత్యాల, వనపర్తి, పెద్దపల్లి, వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నిబంధనల మేరకు లేవని ఎన్ఎంసీ తేల్చింది.

## కరోనా ప్రొటోకాల్స్‌ను ప్రజలకు మళ్లీ గుర్తు చేయాలి




హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో హాస్పిటల్ సిబ్బందిని వైద్యాధికారులు అప్రమత్తం చేయాలని, కరోనా ప్రొటోకాల్స్‌ను ప్రజలకు మళ్లీ గుర్తు చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. ప్రధాని మోడీ అన్ని నియోజకవర్గాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించాలని ఆదేశించడంతో సోమవారం ఆయన గాంధీ ఆస్పత్రిని సందర్శించారు. రోగులకు అందుతున్న సౌకర్యాల గురించి వారినే అడిగి తెలుసుకోవడంతో పాటు అక్కడ సౌకర్యాలు, ఏర్పాట్ల గురించి సూపరింటెండెంట్ నుంచి సమాచారం తీసుకున్నారు. పేషెంట్ల సంఖ్య అధికంగా ఉండటంతో, అవసరమైన చికిత్సలు సదుపాయాలను ఎప్పటికప్పుడు అభివృద్ధి చేయాలని, ఆసుపత్రిలో ఆర్ఎంఓ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉందని, కొత్త విభాగాలు కూడా ప్రారంభమైతాయని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద, ఆధార్ ఆధారంగా పేషెంట్లకు కార్డులు జారీ చేస్తున్నారు. ఆ కార్డు ద్వారా పేషెంట్లు గాంధీ ఆసుపత్రిలోనే కాకుండా ఇతర ఆసుపత్రుల్లోనూ చికిత్స పొందే అవకాశం కల్పిస్తామన్నారు. కోవిడ్ సమయంలో ప్రధాని మోడీ ఆదేశాల మేరకు ఇక్కడ రెండు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని, అవి ఇప్పటికీ పనిచేస్తున్నాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో గాంధీ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి, సౌకర్యాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు.

## కిషన్ రెడ్డి ఇంటి ఎదుట ధర్నా చేయాలి

మొదటి పేజీ తరువాయి

బాధ్యత అన్న మంత్రి పొన్నం. ఇక్కడి నుంచి ప్రాతినిథ్యం వహిస్తూ, కేంద్రమంత్రిగా ఉండి నగర అభివృద్ధికి ఒక్క రూపాయి లేకుండా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి అడ్డుపడుతున్నారన్నారు. జీహెచ్ఎంసీ అభివృద్ధికి నగరంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటటుందన్నారు. బీజేపీ ఎన్నికల ముందు ఇటువంటి రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందన్నారు. కిషన్‌రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తే కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ఇస్తుందనన్నారు. ఇకనైనా హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చే విషయంలో అందరం కలిసి పోరాడుదామన్నారు. కిషన్ రెడ్డి తెలంగాణ కు నిధులు కేటాయించే విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేలవాలన్నారు.



## ప్రధానికి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం

### గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ III ప్రదానం



న్యూ ఢిల్లీ, జూన్ 16 (తీన్మార్ న్యూస్): సైప్రస్ కు తన చారిత్రాత్మక పర్యటనలో రెండవ రోజున, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి నికోసియాలోని అధ్యక్ష భవనంలో ఘన స్వాగతం లభించింది. అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ తో ఆయన ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఆయనకు సైప్రస్ రిపబ్లిక్ యొక్క అత్యున్నత పౌర గౌరవం అయిన గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ III ను ప్రదానం చేశారు. ఈ గుర్తింపు ప్రధానమంత్రి అందుకున్న అంతర్జాతీయ ప్రశంసల జాబితాలోకి మరింతగా చేరింది. తన కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, ఈ గౌరవం తనకు మాత్రమే కాదు, భారతదేశంలోని 1.4 బిలియన్ల ప్రజలకు దక్కుతుందని ప్రధాని మోదీ అన్నారు. రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని తొలిసారిగా సైప్రస్ కు చేసిన చారిత్రాత్మక పర్యటనలో ఈ గౌరవం ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలుస్తుంది.

## ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో విచారణ హాజరైన కేటీఆర్

మొదటి పేజీ తరువాయి




ఈ విచారణలో కేటీఆర్ ఉదయం నుంచి దాదాపు 7 గంటల పాటు 60 ప్రశ్నలను ఏసీబీ సంధించినట్లు తెలుస్తోంది. అవసరమైతే మరోసారి పిలుస్తామని, విచారణకు అందుబాటులో ఉండాలని సమాచారం ఇచ్చినట్లు తెలిపింది. విచారణ అనంతరం నేరుగా తెలంగాణ భవన్ చేరుకున్న కేటీఆర్ పార్టీ నేతలు, కార్యకర్తలతో ముచ్చటించిన తర్వాత సంచలన ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విచారణలో అడిగిన ప్రశ్నలనే అటు, ఇటు తిప్పి అడిగారని అన్నారు. అలాగే తాను ఏసీబీ అధికారులను అడిగిన ప్రశ్నలకు ఎటువంటి సమాధానం లేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రాసిచ్చిన ప్రశ్నలనే పదే పదే అడిగారని, ఎటువంటి అవినీతి జరగలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇది ఒక లొట్టపీసు కేసు అని, సీఎం ఓ లొట్టపీసు సీఎం అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సీఎం రేవంత్ కు తమను ఎలాగైన జైల్లో పెట్టాలని కక్షతో ఉన్నారని విమర్శించారు. తాము ఎటువంటి తప్పు చేయలేదని ఫార్ములా ఈ కార్ రేస్ మొదటి సంవత్సరం సక్సెస్ అయిందని, రెండో సంవత్సరం కూడా ఎట్టిపరిస్థితుల్లో వేదిక మారకుండా ఉండేందుకు ముందస్తుగా నిధులు విడుదల చేశామని ఈ సందర్భంగా కేటీఆర్ ఏసీబీ అధికారులకు చెప్పినట్లు మీడియాతో చెప్పుకొచ్చారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి కి తమను జైలుకు పంపడమో సంతోషం ఇస్తుందటంటే తెలంగాణ అభివృద్ధి కోసం మరో 10 కేసులు నాపై పెట్టిన బరిస్తానని, జైలుకు పంపిన సంతోషంగా వెళ్లి వస్తానని ఈ సందర్భంగా కేటీఆర్ స్పష్టం చేశారు. అతి త్వరలోనే లోకల్ బాడి ఎన్నికలు జరిగే ఉన్నాయని కాంగ్రెస్ పార్టీకి, నేతలకు ఎన్నికల్లో చుక్కలు చూపించాలని ఇదే బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తల ముందున్న లక్ష్యం అని కేటీఆర్ సూచించారు.

## మంత్రి పొంగులేటి ప్రకటనలపై స్పందించిన టీపీసీసీ అధ్యక్షుడు



హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన ప్రకటనలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. మంత్రి పొంగులేటి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మాట్లాడిన వ్యాఖ్యలను మహేష్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు కేబినెట్‌లో చర్చించాల్సిన సున్నితమైన అంశం, దీనిపై ముందస్తు ప్రకటనలు చేయడం సరికాదని విమర్శించారు. ఈ ఎన్నికలు కోర్టు పరిధిలో ఉన్నాయని, అందువల్ల జాగ్రత్తగా మాట్లాడాలని, పార్టీతో సంప్రదించకుండా ఏ మంత్రి లేదా నాయకుడూ ఏకపక్షంగా ప్రకటనలు చేయరాదని ఆయన స్పష్టం చేశారు. ఒక మంత్రిత్వ శాఖకు సంబంధం లేని అంశంపై ఇతర మంత్రి మాట్లాడటం సముచితం కాదని, ఇది పార్టీలో అసమ్మతికి దారితీస్తుందని మహేష్ గౌడ్ హెచ్చరిం చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఖమ్మం పర్యటనలో ఎన్నికల షెడ్యూల్, సంబంధిత వివరాలపై ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రకటనపై మహేష్ గౌడ్ ఆక్షేపించారు. ఈ పార్టీ నాయకులు, మంత్రులు ప్రకటనల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించినట్లు తెలుస్తోంది.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి హైకోర్టులో భారీ ఊరట

హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): కేంద్ర మంత్రి, బీజేపీ నాయకుడు బండి సంజయ్ కి హైకోర్టులో భారీ ఊరట లభించింది. బండి సంజయ్‌పై 2021 నవంబర్‌లో నమోదైన ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసును తెలంగాణ హైకోర్టు సోమవారం కొట్టివేసింది. 2021లో బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో, నల్గొండ-ఖమ్మం-వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపణలు రాగా, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌కు చెందిన అప్పటి తహసీల్దార్ శేషగిరిరావు నవంబర్ 16న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పెన్‌పహాడ్ పోలీసులు బండి సంజయ్‌పై కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయన ఎన్నికల ప్రచార నిబంధనలను అతిక్రమించి, వడ్ల కొనుగోలు కేంద్రాల సందర్శన పేరుతో ఎన్నికల ప్రచారం చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసును తెలంగాణ హైకోర్టు విచారించగా ఈ ఆరోపణలకు ఆధారాలు లేవని, ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్లు నిరూపించబడలేదని బండి తరపు న్యాయవాదులు వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, ఈ కేసును సరైన సాక్ష్యాధారాల నిరూపణ లేని కారణంగా కొట్టివేసింది. బీజేపీ నాయకులు ఈ తీర్పును స్వాగతిస్తూ, ఈ కేసు రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమని ఆరోపించారు.



## విడుదలైన రైతు భరోసా నిధులు

మొదటి పేజీ తరువాయి

నిధులను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇదే విషయంపై మంత్రి తుమ్మల ఓ ప్రకటన విడుదల చేశారు. అందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వానాకాలం 2025 రైతు భరోసా నిధులను రైతు ఖాతాలలోకి జమ చేయడం ఆరంభించడం జరిగిందని తెలిపారు. రైతు భరోసాలో భాగంగా సోమవారం 2 ఎకరాల వరకు ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని. 41.25 లక్షల మంది రైతులకు సంబంధించిన 39.16 లక్షల ఎకరాలకు గాను 2349.83 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేశామని ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారికి వచ్చే 9 రోజుల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామని మంత్రి మంత్రి తుమ్మల చెప్పుకొచ్చారు. అయితే ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా రెండు ఎకరాల భూమి ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయినట్లు మెసేజ్ లు వస్తుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## 18 నెలల పాలనలో కేటీఆర్‌పై 14 కేసులు

మొదటి పేజీ తరువాయి



ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని.. మాట తప్పినందుకు రేవంత్‌రెడ్డిపై కేసు పెట్టాలన్నారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి మాట తప్పిన నిన్ను ఏం చేయాలి రేవంత్ రెడ్డి? అని నిలదీశారు. కేటీఆర్ ఈ రాష్ట్ర గౌరవాన్ని పెంచే విధంగా.. భారతదేశంలో అనేక రాష్ట్రాలు ఈ ఫార్ములా రేసింగ్ కోసం పోటీపడుతుంటే తన శక్తియుక్తులను ఉపయోగించి హైదరాబాద్‌కు ఫార్ములా-ఈ రేసును తీసుకువచ్చారన్నారు. రేవంత్ రెడ్డి మాత్రం ఏ రాష్ట్రం కూడా అందాల పోటీలు నిర్వహించమని తేల్చిచెబితే.. తెలంగాణలో నిర్వహించి ఈ దేశ పరువు, రాష్ట్ర పరువు తీశాడని విమర్శించారు. అందరూ కావాలన్న ఈ కార్ రేసింగ్‌ను తెచ్చి రాష్ట్ర గౌరవం పెంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమని.. ఎవరూ ముందుకు రాని అందాల పోటీలు నిర్వహించి పరువు తీసింది రేవంత్ రెడ్డి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలి కాబట్టి కేటీఆర్‌పై తప్పుడు కేసులు పెట్టి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనలో తుమ్మినా, దగ్గినా కేసులు పెడుతున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కమీషన్లను ఎత్తిచూపితే కేసులు, లఘుచర్ల రైతులకు బేడీలేస్తే కేసులు, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని కేసులు పెట్టినా కేటీఆర్ ఒక వ్యక్తి కాదు శక్తి అని.. లక్షలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, కుటుంబ సభ్యుల అండ ఉన్న కేటీఆర్‌ని ముట్టుకుంటే భస్మం అయిపోతారు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.

## ఆనాటి ప్రాజెక్టు లక్ష్యం..

### గ్రామీణ ప్రాంత మహిళల ఆర్థికాభివృద్ధిని సాధించడమే

తెలంగాణ బ్యూరో, జూన్ 16 (తీన్మార్ న్యూస్): ఏపీ సీఎం చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సరిగ్గా 25 సంవత్సరాల క్రితం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు అనే ఒక మారుమూల ప్రాంతంలో వెలుగు అనే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత మహిళల భాగస్వామ్యంతో గ్రామాల ఆర్థికాభివృద్ధిని సాధించడమే ఆనాటి ప్రాజెక్టు లక్ష్యం. అది కాలక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గా రూపాంతరం చెందిందని సీఎం పేర్కొన్నారు. ఈ క్రమంలో అప్పటి నుంచి లక్షలాది గ్రామీణ మహిళల జీవితాలలో, వేలాది గ్రామాల్లో నిరంతరం అభివృద్ధి వెలుగులు నింపుతూ గ్రామీణ పేదరిక నిర్మూలనకు సెర్ప్ నిరంతరం కృషి చేస్తోంది అన్నారు. సెర్ప్ కార్యకలాపాలలో భాగస్వాములవుతూ నవసమాజ నిర్మాత లై గ్రామీణ పేదరిక నిర్మూలనను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకు వెళ్తున్న గ్రామీణ మహిళలకు వారిని ప్రగతి పథంలో నడిపిస్తున్న సెర్ప్ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా అభినందనలు తెలియజేశారు.

## తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనాలు కోటా షెడ్యూల్ విడుదల

మొదటి పేజీ తరువాయి

ఉయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని సంబంధిత అధికారులు వివరించారు. ఈ టికెట్లు పొందిన వారు జూన్ 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయని తెలిపారు. ఈనెల 21న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను ఉదయం 10 గంటలకు , వర్చువల్ సేవల కోటాను, దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తామని వివరించారు. 23న అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జూన్ 23న ఉదయం 10 గంటలకు , శ్రీవాణి ట్రస్టు టికెట్ల ఆన్ లైన్ కోటాను, ఉదయం 11 గంటలకు, వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నామని వివరించారు . ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు , తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తామన్నారు. పరకామణి సేవ, నవనీత సేవ, గ్రూప్ సూపర్వైజర్ల సేవల ఆగస్టు నెల కోటాను జూన్ 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామని తెలిపారు. భక్తులు https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరారు.



# వ్యాయామం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం

**వ్యాయామం శక్తిని పెంచుతుంది**

**దశల వారిగా ప్రతి పేదవాడికి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత మాది**

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ**



ములుగు జిల్లా, జూన్ 16 (తీన్మార్ న్యూస్): క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు, ఆందోళనలను నివారించవచ్చునీ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని తోపు కుంట లో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సెంటర్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో రెండు ఓపెన్ జిమ్ సెంటర్లులు ఉన్నాయని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, ఆత్మగౌరవాన్ని మెరుగుపరుస్తుందని, వ్యాయామం అధిక బరువు పెరగకుండా నిరోధించడంలో, బరువు తగ్గకుండా ఉండటానికి సహాయపడుతుందని అన్నారు.

ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొంది డబ్బు సంపాదించడమే ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఒక జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇళ్లు లేని నిరుపేదలకు మొదటి విడత గా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం జరిగినదని అన్నారు. ఇళ్ళు లేని నిరుపేదలు ఆందోళన చెందవద్దనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని, రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలు కొనసాగుతున్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ వినూత్న ప్రదర్శన

**ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర బుల్లెట్ బైక్ ల సైలెన్సర్లు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి**







హన్మకొండ, జూన్ 15 (తీన్మార్ న్యూస్): వాహన ధ్వని కాలుష్యం నానాటికీ మితిమీరుతున్నది. ప్రత్యేకించి 'బుల్లెట్' బైక్ పునరాగమనం తర్వాత ఈ సమస్య వికృతరూపం దాల్చింది. అందరూ గాఢనిద్రలో ఉండే అర్ధరాత్రి సమయంలో ప్రశాంతతను భగ్నం చేస్తూ బైకులు వీరవిహారం చేస్తున్నాయి. ఆ బైకులతో వచ్చే ఒరిజనల్ సైలెన్సర్లను తీసివేసి, విపరీత శబ్దాలు చేసే ప్రత్యేక సైలెన్సర్లు బిగించే కారానాలు అనేకచోట్ల వెలిశాయి. వాహన ధ్వని కాలుష్య సెక్షన్ 190(2), 1988 మోటారు వాహనాల చట్టం ప్రకారం బైకులతో వచ్చే సైలెన్సర్లను, హారన్లను మార్చడం నిషేధం. ధ్వని కాలుష్యాన్ని పరిమితుల్లో ఉంచడానికి అవసరమైన ఇతర నిబంధనలు ఆ చట్టంలో ఉన్నాయి. పసిపిల్లలు, వృద్ధులు, రోగులు, ఇతర ప్రజానీకం కూడా ఈ బైకుల ధ్వని కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే విపరీతమైన వత్తిళ్ళతో నిండిన నగర జీవనం, ఈ బైకువీరుల ఆగడాలతో మరింత జటిలమవుతున్నది. ఇప్పటికైనా ఈ సమస్యపై దృష్టి పెట్టి, ప్రజలందరూ ధ్వని కాలుష్య నియంత్రణకు సహకరించాలని హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజావాణి ఫిర్యాదులు- 63 జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**





ములుగు జూన్ 16 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 63 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 17, ఉపాధి కల్పనకు 06, పెన్షన్ 01, ఇతర శాఖలకు సంబంధించినవి 09 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు లాభ సాటి పంటల సాగుపై దృష్టి సారించాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూన్ 16 (తీన్మార్ న్యూస్): రైతులు వ్యవసాయంలో లాభ సాటి పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1031 రైతు వేదికలలో నూతనంగా రైతు నేస్తం అనుసంధానం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీ.ఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరన్నర కాలంలో రైతులు సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం చేసినట్లు తెలిపారు. 9 రోజుల వ్యవధిలో రైతుల భూమి కలిగిన ప్రతి ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని అన్నారు.రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులకు ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తికు ప్రణాళికలు తయారు చేసినట్లు తెలిపారు. రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని, వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని ఆశీర్వదాలు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే కట్టడానికి సరిపోయిందని అన్నారు.

గత పాలకులు అనాలోచిత నిర్ణయాలతో ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని, మనం అధికారంలోకి వచ్చే సమయానికి రైతుల నుండి ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉందని అన్నారు. గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని కానీ నేడు రైతులను రాజును చేసేందుకు ప్రజా ప్రభుత్వం ఏ రాష్ట్రం అమలు చేయని పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని అన్నారు. వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తెలంగాణ అధిగమించి నట్లు తెలిపారు. గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల మంది రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు. రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పంటకు నష్ట పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ మనం చేసిన రుణమాఫీ పై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని, కానీ మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు జరిగిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చేశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు. ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 మంది దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, గతంలో నోటిఫికేషన్ల కోసం ఉద్యమాలు చేసిన యువత, నేడు ఆలస్యంగా ఇవ్వమని కోరుతూ ధర్నాలు చేస్తుందని అన్నారు. సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించామని అన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని అన్నారు. రైతులకు వ్యవసాయంలో సాంకేతికత చేయాల్సిన అవసరం ఉందని, ఏ.ఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు మంచి దిగుబడులు వస్తాయని, తద్వారా భూసారం పెరుగుతుందని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని, రైతుల భూములలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి అంబానీ, ఆదానీలతో వారు పోటీపడే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక

లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జొన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. వ్యవసాయ సీలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చి పేదలకు గతంలో ఇందిరమ్మ భూములు పంచి పెట్టిందని, ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు అందించిందని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, సన్న బియ్యంనకు 500 బోనస్ క్రింద 1,199 కోట్ల, రైతు బీమా క్రింద 2,182 కోట్ల రూపాయల, 200 కోట్ల పంట నష్ట పరిహారం, 16, 691 కోట్లతో ఉచిత విద్యుత్, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం మొత్తం 70 వేల కోట్ల ఖర్చు చేశామని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 112 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. గతంలో మన్మోహన్ సింగ్, వైయస్సార్ హయాం లో దేశం మొత్తం మీద 70 వేల కోట్ల రుణమాఫీ చేస్తే, 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7,625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తుంది తెలంగాణ రైతు అని అన్నారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని నేడు కోరుకుంటుందని అన్నారు. ఉచిత విద్యుత్తు, నీటి పారుదల ప్రాజెక్టులు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. రాష్ట్ర మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ మాట్లా దారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే గండ్ర





కొత్తపెల్లి గోరి, జూన్ 16 (తీన్మార్ న్యూస్): కొత్తపెల్లి గోరి మండలంలో వివిధ గ్రామాలలో సుడిగాలి పర్యటన పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన ఈరోజు గోరుకొత్తపల్లి మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ. అనంతరం గోరుకొత్తపల్లి మండలంలో ఏర్పాటుచేసిన సమావేశంలో గోరుకొత్తపల్లి మండలం నూతనంగా ఏర్పడిన సందర్భంగా మండలానికి కావలసిన 160 లక్షలతో ఎమ్మార్వో ఆఫీస్ మరియు 160 లక్షలతో ఎంపీడీవో ఆఫీస్ అలాగే శాంతి భద్రతల దృశ్య పోలీస్ స్టేషన్ ను మంజూరు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చేశానని మండలలోని ప్రజల కోరిక మేరకు గ్రంథాలయాన్ని తక్షణమే నిర్మిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నియోజకవర్గంలోని నూతనంగా ఏర్పాటైన గోరు కొత్తపెల్లి మండలాన్ని మోడల్ మండలంగా తీర్చిదిద్దుతానని హామీ ఇవ్వడం జరిగింది. మండలంలోని భూముల సమస్య అధికంగా ఉన్నందున తక్షణమే 50 60 రోజులలో ఈ ఒక సమస్యను పూర్తిగా పరిష్కరిస్తానని మండల ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే మండలంలోని సీఎం సహాయ నిధి కింద 30 4500 రూపాయలు వచ్చినటువంటి చెక్కులను మండలంలోని 11 మంది లబ్ధిదారులకుఎమ్మెల్యే గారు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, జూన్ 16 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను వెంటనేహొపరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగినహొప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి,హొఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జడ్పీ సీఈఓ రామి రెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, హౌజింగ్ పిడి గణపతిలతో కలసి ప్రజావాణి వినతులు స్వీకరించారు. నేటి ప్రజావాణిలో వివిధ రకాల సమస్యల సంబంధించిన 127 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. రెవెన్యూ శాఖ 51, పిడి హౌసింగ్ 12, జి డబ్ల్యూ యం సి వరంగల్ 13 దరఖాస్తులు రాగా మిగత వివిధ శాఖలకు సంబంధించినవి 51 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యలను పరిష్కరించాలని, సమస్య పరిష్కరించలేని సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే వాటిని దరఖాస్తుదారునికి అర్థం అయ్యేలా చెప్పాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఇప్పటివరకు నిర్వహించిన గ్రీవెన్స్ లో స్వీకరించిన మొత్తం 11,221 దరఖాస్తులలో 10,349 దరఖాస్తులు పరిష్కరించగా 872 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వారిని కూడా త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసిఓ నీరజ, డిపిఓ కల్పన డిఎంహెచ్ఓ సాంబశివరావు, డీఈవో జ్ఞానేశ్వర్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి : హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





హనుమకొండ జిల్లా, జూన్ 16 (తీన్మార్ న్యూస్): సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన కలెక్టర్, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, భూ రికార్డులు సర్వే, విద్యుత్, మున్సిపల్, విద్య, పోలీస్, సాగునీటిపారుదల, ఆర్ అండ్ బి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, కుడా, ఉపాధి కల్పన, వ్యవసాయ శాఖ, మైన్స్, కోశాధికారి, తదితర శాఖలకు సంబంధించి 145 అర్జీలను ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, సిపిఓ సత్యనారాయణ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిసార్లైనా విచారణకు వస్తా

- రేవంత్‌కు దమ్ముంటే లైవ్‌డిటెక్టర్‌కు సిద్ధమా..?
- అక్రమ కేసులతో ప్రశ్నించేతత్వాన్ని ఆపలేరు
- జైలు.. కేసులు మాకు కొత్తకాదు..
- ప్రజలే రేవంత్‌కు గుణపాఠం చెప్తరు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, జూన్ 16:** అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల కంటే.. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో శ్రద్ధ చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి మీకు ధైర్యం ఉంటే లైవ్‌డికెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి చేసిందేమీ లేదని, విచారణలు.. కమిషన్లు అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. తమకు చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని.. ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వస్తానని చెప్పారు. తెలంగాణ కోసం ఇప్పటికే జైలుకు వెళ్లొచ్చానని, మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది లేదని తేల్చిచెప్పారు. ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు తెలంగాణ భవన్ నుంచి బయల్దేరే ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'నిజం నిలకడ మీద తెలుస్తుందని, చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని తెలిపారు. కాబట్టే ఏసీబీ విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తామని చెప్పారు. విచారణకు పిలవడం ఇది మూడోసారని.. మూడుసార్లు కాదు.. 30 సార్లు అయినా విచారణకు వస్తానని అన్నారు. మా మీద కేసులు బనాయించి మమ్మల్ని ఇబ్బంది పెట్టి, కమిషన్లు వేసి మమ్మల్ని వేధించినంత మాత్రాన ప్రజల తరపున ప్రశ్నించకుండా బంద్ చేస్తామనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం అజ్ఞానం అవుతుంది తప్పా ఇంకొకటి కానేకాదని ధ్వజమెత్తారు. కేసీఆర్, హరీశ్‌రావును కాళేశ్వరం కమిషన్ల ముందు కూర్చోబెట్టారు. వారిని కమిషన్ ముందు కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నన్ను మళ్లీ ఏసీబీ విచారణకు పిలిచి రాక్షస ఆనందం పొందుతున్నారని, అవసరమైతే నన్ను అరెస్టు కూడా చేస్తారు కావచ్చు అని అనుమానం వ్యక్తంచేశారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా జైలుకు వెళ్లొచ్చా... ఫార్ములా ఈ రేసులో తెలంగాణను ప్రపంచంలో నంబర్ వన్ చేశామని గుర్తుచేశారు. మీరు ఇచ్చిన హామీలు, వాగ్ధానాలు నెరవేర్చే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మీరు ఇచ్చిన 420 హామీలు, దొంగ ఆరు గ్యారెంటీలు, మీరిచ్చిన డిక్లరేషన్లను అమలుచేయాల్సిందేనని డిమాండ్‌చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తోందని సంకేతాలు వస్తున్నాయని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఏదో ఒక కమిషన్, ఎంక్వయిరీ అంటూ కాలయాపన చేస్తున్నాడు. కాంగ్రెస్, బీజేపీ దొంగనాటకాలు, దొంగ బాగోతం అంతా తెలంగాణ ప్రజలకు అంతా అర్థమయింది. ఒక కేసు కాదు ఇంకా వెయ్యి కేసులు పెట్టినా మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. మాలో ఒకరిద్దరినీ జైలులో పెట్టొచ్చు. కానీ లక్షలమంది కేసీఆర్ సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు లేదని కేటీఆర్ అన్నారు.

# స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

- జైలుకు పోవాలన్న తొందరలో కెటిఆర్
- మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు



**ములుగు, జూన్ 16 :** స్థానిక ఎన్నికల నిర్వహణపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యకర్తల మీటింగ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల విషయంలో త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. నాలుగు నుంచి ఐదు రోజుల్లో పూర్తి వివరాలు బయటకు వస్తాయి. నోటిఫికేషన్ గురించి ఇప్పటివరకు ఎవరూ అధికారికంగా ప్రకటన చేయలేదు. అలాగే తాను కూడా ఎటువంటి తప్పుడు ప్రకటన ఇవ్వలేదు.. నా మాటల్లో మార్పు లేదని స్పష్టతనిచ్చారు. ఈ అంశంపై పూర్తి అవగాహన వచ్చే అవకాశముందని మంత్రి తెలిపారు. ఎన్నికలపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగుతామని, అన్ని వర్గాలను ప్రతినిధ్యం కలిగించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉండగా.. మంత్రి సీతక్క మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కేటీఆర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారు.. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని మా సీఎంను రెచ్చగొడుతున్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉంది.. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకుంది.. నేను వెనకబడ్డా అని కేటీఆర్ కూడా జైలుకు వెళ్లే పథకం రచించాలని అనుకుంటున్నాడు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నాడు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలను కుంటున్నాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.కేటీఆర్‌కు జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఐసీసీసీలో జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి రాక్షసానందం పొందుతున్నారని, అవసరమైతే తనను అరెస్ట్ కూడా చేయొచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తనకు జైలు, కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి వచ్చానంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. జైలు గురించి కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

- ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు
- గతంలోనే దీనిపై బిజెపి స్పష్టత ఇచ్చింది
- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, జూన్ 16 :** కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

# బీజేపీ కార్యాలయం ముందు ధర్నా చేయండి



- నిధుల కోసం కిషన్ రెడ్డిని నిలదీయండి
- బిజెపి కార్పొరేటర్ల ధర్నాపై మంత్రి పొన్నం విమర్శలు

**హైదరాబాద్, జూన్ 16:** బిజెపి కార్పోరేటర్లు సమస్య పరిస్కారం కోసం వెళ్లి బిజెపి కార్యాలయం వద్ద ధర్నా చేయాలని హైదరాబాద్ లోని జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు నిర్వహించిన ధర్నాపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. నిధులను కూడా కిషన్ రెడ్డి వద్ద నిలదీయాలని అన్నారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై బీజేపీ చేస్తున్న విమర్శలను మంత్రి ఖండించారు. ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీ నేతలు ధర్నా చేయాల్సింది జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు కాదు.. హైదరాబాద్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని మండిపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా తెచ్చేందుకు ప్రయత్నించకుండా బీజేపీ నాయకులు రాజకీయ స్టంట్లు వేయడం సరికాదని విమర్శించారు. నగర అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా కేంద్ర ప్రభుత్వం మారిందని, దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వైఫల్యమే కారణమని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఈ విధమైన రాజకీయాలు చేయడం కన్నా, కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తే మేము కూడా వస్తాం అని మంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ అభివృద్ధికి అందరం కలిసి నిధులు తీసుకురావాలన్న మంత్రి, ఈ విషయాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నారు. నగర అభివృద్ధి మా బాధ్యత. రాజకీయాలు దానికి అడ్డుకావద్దు అని హెచ్చరించారు. మొత్తంగా కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి బీజేపీ నాయకులు తమ సొంత నేత కిషన్ రెడ్డిపై ఒత్తిడి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ అసహనం



**హైదరాబాద్, జూన్ 16 :** స్థానిక సంస్థల ఎన్నికలపై రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న ఈ ఎన్నికల విషయంలో మంత్రి పొంగులేటి ప్రకటన చేయడాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. ఈ తరహా అంశాలను కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, వాటిని ముందుగానే మీడియాకు వెల్లడి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. ఒక మంత్రిత్వ శాఖ పరిధిలోని అంశంపై వేరొకరు మాట్లాడడం అనవసరమైన మాట్లాడ్డం ఏంటని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మండిపడ్డారు. అంతేకాదు, ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్న వివాదాస్పద అంశాలపై మాట్లాడేటప్పుడు మంత్రులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాంటి సున్నితమైన విషయాలను మీడియా ముందుకు తీసుకురావడం పట్ల పార్టీ అధిష్ఠానం అసహనం వ్యక్తం చేసింది. ఈ తరహా ప్రకటనలు పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉన్నందున పార్టీతో సంప్రదించకుండా ఏ విధమైన ప్రకటనలు చేయొద్దని టీపీసీసీ చీఫ్ మంత్రులకు సూచించారు. ప్రతి మంత్రి తమ శాఖ పరిధిలోని అంశాల పట్ల మాత్రమే స్పందించాలని, కోర్టు పరిధిలో ఉన్న విషయాలపై మాట్లాడేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని టీపీసీసీ చీఫ్ ప్రభుత్వ మంత్రులను కోరారు.



# ఇరాన్ యుద్ధంతో చమురుధరలపై ప్రభావం

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండటంతో చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకు కూడా వ్యాపిస్తే మాత్రం ప్రపంచ ఇంధనానికి జీవనాడి లాంటి హర్మూజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉంది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పున్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదో వంతు రవాణా అవుతుందంటే దాని ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. దీనిలో రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి.ఇందులో వెరీలార్జ్ క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. దీనిలో ఒమన్ తీరం నుంచి నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశిస్తాయి. చమురును నింపుకొని ఇరాన్ సమీపం నుంచి హర్మూజ్‌ను దాటి బయటకు వస్తాయి. పశ్చిమాసియాలో ఈ యుద్ధం వల్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే ప్రక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్ఎన్‌జీ ముడి చమురుకు సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్ఎన్‌జీ ధర సైతం పెరుగు తుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6-7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022-25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హోర్ముజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హోర్ముజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో సగానికిపైగా హోర్ముజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారత్ ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది. భారత్ అవసరాలకు వాడే చమురులో 40 శాతం ఈ మార్గం నుంచే రవాణా అవుతోంది. ఇరాక్, సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్ నుంచి మనం దిగుమతి చేసుకొంటున్నాం. మన దేశం వినియోగించే ఇంధనంలో 90 శాతం వివిధ మార్కెట్ల నుంచి దిగుమతి చేసుకొంటున్నాం. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధి మూసుకుపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంతోపాటు.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్ఎన్‌జీ ధరలకు రెక్కలు రావడం ఖాయం. దీంతో భారత ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థల ఆర్థిక పరిస్థితి మళ్లీ దారుణంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూన్ 13న కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి మాట్లాడుతూ దేశీయ అవసరాలకు సరిపడా చమురు సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వివిధ దేశాలతో మనకు ఉన్న చమురు ఒప్పందాలకు తోడు.. మనకు ఉన్న వ్యూహాత్మక నిల్వలు 74 రోజులకు సరిపోతాయి. ఇరాన్ ఎన్నడూ హర్మూజ్ జలసంధిని మూయలేదు. వాస్తవానికి టెహ్రాన్ ఉత్పత్తి చేసే చమురులో 80శాతం చైనా కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో హర్మూజ్‌ను మూస్తే.. దాని ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుంది. గతంలో ఇరాన్-ఇరాక్ యుద్ధం సమయంలో కూడా ఈ జలసంధి తెరిచే ఉంది. 1973లో ఈజిప్ట్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమదేశాలపై నాడు సౌదీ అరేబియా, దాని మద్దతుదారులు చమురు వ్యాపారం నిలిపేశారు. కాకపోతే ఇప్పుడు అలాంటి నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. కొంతకాలం కిందట వరకు అమెరికా అత్యధికంగా ఇంధనం దిగుమతి చేసుకొనేది.. ఇప్పుడు అది కూడా భారీ ఎత్తున చమురును ఎగుమతి చేస్తోంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. దీనిలో అత్యధికం ఖతార్ ఎగుమతి చేస్తుంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయమైనా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది. దీన్ని గుర్తించిన అమెరికా బహ్రెయిన్‌లో తన ఫిఫ్త్ ఫ్లీట్ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంది. ఇక ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్‌జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. 1980-88 వరకు జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి. తాజా యుద్ధం వల్ల ఈ జలసంధి మూసేస్తే పరిస్థితి దారుణంగా ఉండనుంది. ప్రధానంగా భారత్‌పై తీవ్ర ప్రభావం పడనుంది.

# రమేష్ నిజంగా మృత్యుంజయుడే!

## అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదం

## రమేశ్ బయటపడ్డ ఘటనపై తాజాగా మరో వీడియో

## విమాన ప్రమాదం నుంచి లేచి నడచుకుంటూ వస్తున్న దృశ్యం





**న్యూఢిల్లీ, జూన్ 16:** ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన అహ్మదాబాద్ ఎయిరిండియా ప్రమాదం ఘటనలో మరో కొత్త వీడియో బయటకొచ్చింది. జూన్ 12న జరిగిన ఈ విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ ఏకైక వ్యక్తి విశ్వస్ కుమార్ రమేష్ క్రాష్ సైట్ నుంచి బయటకు నడుస్తున్నట్లు మరో కొత్త వీడియో వెలుగులోకి వచ్చింది. మెడికల్ కాలేజీ హాస్టల్ ఆవరణ నుంచి బయటకు వెళుతుండగా అతని వెనుక ఉన్న క్రాష్ సైట్ నుంచి దట్టమైన పొగలు ఎగిసిపడుతున్నాయి. రమేష్ వైట్ టీ షర్టులో నడుస్తూ ఎడమ చేతిలో ఫోన్ పట్టుకుని ఉన్నట్లు ఈ వీడియోలో కనిపిస్తోంది. అతడి వెనకాల అగ్ని పర్వతంలా మండుతోన్న విమాన ప్రమాద దృశ్యాలు కనిపిస్తున్నాయి. దట్టమైన నల్లటి పొగ కమ్ముకోవడంతో పాటు చాలా మంది గందరగోళంతో పరుగెడుతూ కనిపిస్తున్నారు. ఇంతకు ముందు విమాన ప్రమాదం జరిగిన 33 సెకన్లకే ఓ వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ వీడియోలో రమేష్ గాయాలతో రక్తం కారుతూ నడుస్తూ కనిపించాడు. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్‌కుమార్ రమేశ్. ప్రమాదం అనంతరం ఆయన నడచుకుంటూ అంబులెన్స్ ఎక్కిన దృశ్యాలు ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనకు సంబంధించి మరో వీడియో బయటికొచ్చింది. అందులో ఆయన ప్రమాద స్థలం నుంచి నడుచుకుంటూ వస్తోన్న దృశ్యాలు ఉన్నాయి. విమానం నివాస సముదాయాల మధ్య బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలగానే స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కొందరు ప్రమాదం గురించి పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో తెలుపు రంగు టీషర్ట్ ధరించిన ఓ వ్యక్తి చేతిలో మొబైల్ ఫోన్ పట్టుకుని ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి రోడ్డుపైకి రావడం గమనించారు. ఆయనను చూసి తొలుత వారు షాక్ అయ్యారు. ఆ తర్వాత శరీరంపై గాయాలు చూసి వెంటనే అక్కడి నుంచి తీసుకెళ్లారు. అనంతరం ఆ వ్యక్తి.. ప్రమాదానికి గురైన విమానంలోని ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ రమేశ్ అని తెలిసింది. ఘటనాస్థలం నుంచి ఆయన బయటకు వస్తుండగా వెనుక విమానం కాలిపోయిన దృశ్యాలు ఈ వీడియోలో కన్పించగా.. ప్రమాదం కారణంగా అక్కడ భారీ ఎత్తున పొగ అలుముకుంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్..గుజరాత్‌లోని తన కుటుంబాన్ని కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటులో ఆయన కూర్చున్నారు. విమానం కూలగానే తన సీటు విరిగి కింద పడిపోయిందని.. అందుకే విమానంలో చెలరేగిన మంటలు తనకు అంటుకోలేదని ఇటీవల తెలిపారు. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నట్టు.. శిథిలాల నుంచి మెల్లగా నడుచు కుంటూ బయటకు వచ్చానని అన్నారు. విశ్వాస్ ఒక్కరే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఇక, విమానం భవనంపై కూలడంతో అందులోని 33 మంది మృతిచెందిన సంగతి తెలిసిందే.

# యువతిపై చేయి చేసుకున్న ర్యాపిడో రైడర్



**బెంగళూరు, జూన్ 16:** ర్యాపిడో బైక్ డ్రైవర్ ఓ యువతిపై చేయి చేసుకున్న సంఘటన సోమవారం కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో చోటుచేసుకుంది. ర్యాపిడో బైక్ రైడర్ ఓ అమ్మాయిపై చేయి చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ర్యాపిడో, ఊబర్, ఓలా వంటి సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో రైడ్ బుక్ చేసుకుని ఈజీగా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు ఎక్కువగా వీటిపైనే ఆధారపడి ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో బెంగళూరులో ఓ యువతి ర్యాపిడో బైక్ రైడ్ బుక్ చేసుకుంది. ఈ క్రమంలో ఆమెకు చేదు అనుభవం ఎదురైంది. ర్యాపిడో బైక్ డ్రైవర్ ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంప్ చేశాడు. దీంతో ఆమె రైడ్‌ను మధ్యలోనే ఆపి కిందకు దిగింది. ర్యాష్ డ్రైవింగ్‌పై అతడిని ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఆగ్రహంతో ఊగిపోయిన బైక్ డ్రైవర్.. ఆ యువతిపై చేయి చేసుకున్నాడు. రోడ్డుపైనే యువతి చెంప ఛెళ్లుమనిపించాడు. దీంతో ఆమె ఒక్కసారిగా కింద పడిపోయింది. అక్కడున్న స్థానికులు ఈ తతంగాన్నంతా చూస్తున్నారు తప్పితే ఆపే ప్రయత్నం చేయలేదు. ఈ నెల జూన్ 14న జయనగర్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ ఘటన తాజాగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సంఘటన పై బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# లేడీ డాన్..

## గ్యాస్ స్టేషన్ సిబ్బందిపై గన్‌తో గురిపెట్టిన మహిళ

**లక్నో, జూన్ 16:** గ్యాస్ స్టేషన్ సిబ్బందితో ఒక కుటుంబం వాగ్వాదానికి దిగింది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబానికి చెందిన మహిళ గ్యాస్ స్టేషన్ వ్యక్తి ఛాతిపై గన్ గురిపెట్టింది. నీ కుటుంబం గుర్తుపట్టలేనంతగా బుల్లెట్లతో కాల్చేస్తానని బెదిరించింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్‌లో ఈ సంఘటన జరిగింది. ఆదివారం సాయంత్రం ఒక కుటుంబం కారులో సీఎన్‌జీ రీఫిల్ కోసం గ్యాస్ స్టేషన్‌కు చేరుకున్నది. కాగా, సీఎన్‌జీ ఫిల్ చేస్తున్న సిబ్బంది భద్రత దృష్ట్యా కారులో ఉన్న వారిని బయటకు రావాలని సూచించాడు. అయితే కారు దిగిన ఎహ్‌సాన్ ఖాన్, గ్యాస్ స్టేషన్ సిబ్బంది రజనీష్ కుమార్‌తో వాగ్వాదానికి దిగాడు. మీదకు వెళ్లడంతో ఆ వ్యక్తి చేతితో తోశాడు. ఇది చూసి ఖాన్ కుమార్తె అరిబా ఆగ్రహించింది. వెంటనే కారు వద్దకు వెళ్లి రివాల్వర్ తెచ్చింది. గ్యాస్ స్టేషన్ సిబ్బంది రజనీష్ కుమార్ ఛాతికి గురిపెట్టింది. నీ కుటుంబం నిన్ను గుర్తుపట్టలేనంతగా చాలా బుల్లెట్లతో కాల్చేస్తానని బెదిరించింది. అక్కడున్న వారు జోక్యం చేసుకుని సర్దిచెప్పారు. దీంతో ఆ కుటుంబం కారులో అక్కడి నుంచి వెళ్లిపోయింది. మరోవైపు గ్యాస్ స్టేషన్ సిబ్బంది రజనీష్ కుమార్ ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. ఖాన్ కుటుంబాన్ని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అతడి పేరుతో రిజిస్టర్ అయిన లైసెన్స్ ఉన్న ఆ రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి నమోదు చేస్తున్నారు. కాగా, గ్యాస్ స్టేషన్‌లోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# హర్యానా మోడల్ దారుణ హత్య

**న్యూఢిల్లీ, జూన్ 16:** జూన్ 15 ఆదివారం రాత్రి శీతల్ మృతదేహాన్ని గుర్తించారు పోలీసులు. సోనిపట్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని సివిల్ ఆసుపత్రికి పోస్ట్ మార్టం కోసం పంపారు. స్థానిక సివిల్ ఆసుపత్రికి పోస్ట్‌మార్టం కోసం పంపారు. హత్య వెనుక ఉన్న కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు. హర్యానాలో రెండు రోజుల క్రితం కనిపించకుండా పోయిన మోడల్ శీతల్ అలియాస్ సిమ్మీ చౌదరి శవమై కనిపించింది. హర్యానాలోని సోనిపట్ ప్రాంతంలో శీతల్‌ను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. దుండగులు శీతల్‌ని గొంతు కోసి చంపారు. ఖండా గ్రామానికి సమీపంలోని ఓ కాలువలో ఆమె మృతదేహం లభ్యమైంది. ఆమె చేతులు, ఛాతీపై ఉన్న పచ్చబొట్లు ఆధారంగా ఆమెను పోలీసులు గుర్తించారు. శీతల్ హర్యాన్వి మ్యూజిక్ వీడియోలలో పనిచేసేది. ఆమె తన సోదరి నేహాతో కలిసి ఖలీలా మజ్రాలో నివసిస్తోంది. హర్యానాలో 2 రోజుల క్రితం



కనిపించకుండా పోయిన మోడల్ శీతల్ అలియాస్ సిమ్మీ చౌదరి శవమై కనిపించింది.

# బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు

## ఐదుగురు మృతి.. పలువురికి గాయాలు

**లక్నో, జూన్ 16:** ఉత్తర ప్రదేశ్‌లోని బాణసంచా కర్మాగారంలో సోమవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో తొమ్మిది మంది మహిళలు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరందిరినీ హుటాహుటీన దగ్గర్లోని ఆస్పత్రులకు తరలించారు. అటార్సి గ్రామంలోని టపాసుల తయారీ కేంద్రంలో ఈ పేలుడు సంభవించింది. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి అత్యవసర సేవలైన అగ్నిమాపక, అంబులెన్స్, పోలీసులు భారీగా చేరుకున్నారు. చనిపోయినవారి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఈ ఘటన పై రాజబ్‌పూర్ పోలీస్ స్టేషన్ అధికారి మాట్లాడుతూ, 'ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు అటార్సిలోని లైసెన్స్ పొందిన బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు, అంబులెన్స్, అగ్నిమాపక దళం వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళా కార్మికులు మరణించారు. తొమ్మిదిమంది గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాం. మృతదేహాలకు పోస్ట్‌మార్టం జరుగుతోంది. పేలుడు వెనుక గల కారణాన్ని దర్యాప్తు చేస్తున్నాం.' అని ఆయన వెల్లడించారు.



# కోర్టులో నలుగురు ఎమ్మెల్యేలు పిల్

## ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని వివరణ

## విచారణ వాయిదా వేసిన కోర్టు

**హైదరాబాద్, జూన్ 16:** తెలంగాణ హైకోర్టులో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, మురళినాయక్‌లు పిల్ దాఖలు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ ఎమ్మెల్యేలు పిల్ వేశారు. ఈ పిటీషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని సర్వే నెం.119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని న్యాయవాది కోర్టుకు వివరించారు. సర్వే నెంబర్‌ని మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని పిల్‌లో ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 2023లో రంగారెడ్డి కలెక్టర్ నిరభ్యంతర పత్రం జారీ చేయడంతో జీహెచ్‌ఎంసీ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని న్యాయవాది తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలంలో 8 టవర్లలో ఒక్కో దాంట్లో 47 అంతస్థులు నిర్మిస్తున్నారని న్యాయవాది చెప్పారు. ఖాజాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయని చిక్కుడు ప్రభాకర్ న్యాయస్థానానికి వివరించారు. ఓ ప్రైవేట్ పాఠశాలకు 150మీటర్ల పరిధిలోనే రెడీమిక్స్ ప్లాంట్ ఏర్పాటు చేశారని న్యాయవాది తెలిపారు. దీనివల్ల పర్యావరణం కాలుష్యమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకునేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించాలని న్యాయస్థానాన్ని ఎమ్మెల్యేలు కోరారు. ఈ భూమికి సంబంధించి సీఎస్, ప్రతివాదులకు మరోసారి వినతిపత్రం ఇవ్వాలని పిటీషనర్లను సీజే ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

# హైదరాబాద్‌కు వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు

## విచారణ చేపట్టిన అధికారులు

**హైదరాబాద్, జూన్ 16:** జర్మనీ నుంచి హైదరాబాద్ వస్తున్న లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. లుఫ్తాన్సా ఎల్‌హెచ్ 752 విమానానికి ఈ బెదిరింపు కాల్ రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో పైలట్ ల్యాండ్ చేయలేదు. విమానం తిరిగి జర్మ నీకి ప్రయాణమైంది. కాగా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు రావాల్సిన విమానం తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్ విమానాశ్రయానికి వెళ్లింది. దీంతో జర్మనీ పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ సాగిస్తున్నారు. జర్మనీ నుంచి బయలుదేరిన విమానం దాదాపు 8, 9 గంటల తర్వాత శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోవాల్సి ఉంది. విమానంలో ఎక్కువ మంది హైదరాబాద్‌కు చెందిన ప్రయాణీకులు ఉన్నారు. అలాగే ముంబైకు చెందిన వారు కూడా ఉన్నారు. అయితే బాంబు బెదిరింపు కారణంతో లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ విమానానం తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్‌కు వెళ్లింది. అక్కడ ఎయిర్ పోర్టు అధికారులు పరిశీలించిన తర్వాత బాంబు లేదని తేల్చారు. అదొక ఫేక్ కాల్‌గా గుర్తించారు. అయినా మరో 2, 3 గంటలు విమానాన్ని పూర్తిగా తనిఖీలు చేసిన తర్వాత బయలుదేరే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విమానాశ్రయంలోనే ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. జర్మనీ నుంచి బయలుదేరిన సుమారు రెండు గంటల ప్రయాణం అనంతరం విమానానికి బాంబు బెదిరింపు కాల్ రావడంతో పైలట్ తిరిగి ఫ్లైట్‌ను ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లించారు. అనంతరం అధికారులు విమానాన్ని ఆధీనంలోకి తీసుకొని భద్రత చర్యలు చేపట్టారు. ఎల్‌హెచ్ 752 విమానం జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్‌పోర్టు నుంచి అక్కడి కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 2.14 గంటలకు బయలుదేరింది. షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆదివారం అర్ధరాత్రి దాటాక చేరుకోవాల్సి ఉంది. అయితే బాంబు బెదిరింపు కారణంగా విమానాన్ని వెనక్కి మళ్లించారు. హైదరాబాద్‌లో విమానం ల్యాండింగ్‌కు అనుమతి రాకపోవడంతోనే ఫ్లైట్‌ను వెనక్కి మళ్లించినట్లు సమాచారం. ప్రస్తుతం ప్రయాణికులకు విమానాశ్రయంలోనే వసతి కల్పించినట్లు తెలియవచ్చింది.

# ఇరాన్‌పై అణుదాడికి ఇజ్రాయెల్ కుట్ర

**అదే జరిగితే పాక్ రంగలోకి దగుతుంది**

**ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి వ్యాఖ్యలు**

**రెజాయ్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన పాక్ రక్షణ మంత్రి**

**టెహ్రాన్,జూన్16 :** ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులతో ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ తమపై అణుబాంబును ప్రయోగిస్తే.. పాకిస్థాన్ రంగంలోకి దిగి దానిపై న్యూక్లియర్ అటాక్ చేస్తుందని వ్యాఖ్యానించారు. రెజాయి వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ తాజాగా స్పందించింది. రెజాయి వ్యాఖ్యలను పాక్ కొట్టిపారేసింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పష్టతనిచ్చారు. అణు దాడికి సంబంధించి ఇరాన్‌కు ఎలాంటి హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ.. ఇజ్రాయెల్‌తో జరుగుతున్న విస్తృత వివాదంలో ఇరాన్‌కు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. 'ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్‌కు మా మద్దతు తెలిపాం. అణుదాడి హామీ ఇవ్వలేదు. అణు ఆయుధాలను కేవలం మా ప్రజలు, మా దేశ రక్షణ కోసం మాత్రమే ఉపయోగిస్తాం' అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ అప్రకటిత అణ్వాయుధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది విస్తృత ప్రాంతీయ సంఘర్షణను మరింత పెంచుతుందని వ్యాఖ్యానించారు. ఇరాన్ ప్రభుత్వం అధీనంలోని ఓ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెజాయి మాట్లాడుతూ.. 'ఇజ్రాయెల్ మాపై అణుదాడి చేస్తే.. పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబును ప్రయోగిస్తుంది. ఈ మేరకు పాకిస్థాన్ నుంచి మాకు హామీ ఉంది' అని మొహసిన్ వ్యాఖ్యానించారు. టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్ తదితర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని మొహసిన్ ప్రతిపాదించారు. కానీ ఆయా దేశాలు ఇరాన్ యూనిఫామ్ వేసుకోవడానికి సిద్ధంగా లేవని వ్యాఖ్యానించారు. ఒక్క ఇస్లామిక్ దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే రాత్రికి రాత్రే ప్రాంతీయ బలాబలాలు మారిపోతాయన్నారు. కాగా ప్రపంచంలో ప్రస్తుతం అణ్వాయుధాలున్న దేశాల జాబితాలో ఇజ్రాయెల్, పాకిస్థాన్ దేశాలు స్థానం దక్కించుకొన్నాయి. ఈ జాబితాలో ఇప్పటికే అమెరికా, రష్యా, ఫ్రాన్స్, భారత్, ఉత్తర కొరియా ఉన్నాయి.

# అవును...యశస్విని "నేత"!!



పాలకుర్తి : ఈ ఫోటోలో కనిపిస్తున్న దృశ్యం ఒక సంప్రదాయ చేనేత మరమగ్గం నిర్వహించే పద్మశాలి కుటుంబం లా కనిపిస్తుంది కదా అవును నిజమే... మరి ఆ యంత్రం పై కూర్చొని బట్ట నేస్తున్న యువతి ఎవరు అని అందరికీ సందేహం కలుగుతుంది కదా మరి ఆమె ఎవరు ఒక యువతి మరమగ్గం ముందు కూర్చొని బట్ట నెయ్యడం ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. ఆమె చిరునవ్వుతో పని చేస్తున్నది, ఆమె నేత పనిని ఎంతో ఉత్సాహాకంగా చేస్తునట్టు కనిపిస్తుంది సదరు యువతి తో పాటు వెనుక ఉన్న మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించారు (చీరలు మరియు చుడీదార్‌లు). యువతి ధరించిన డ్రెస్‌లో నీలం, ఎరుపు రంగులు మెరిసేలా ఉన్నాయి – ఇది చూస్తే స్థానిక హస్తకళ ప్రోగ్రాం లా కనిపిస్తుంది కదా యువతి వెనుక కొంతమంది వృద్ధులు మరియు పురుషులు కనిపిస్తున్నారు. వారు ఈ నేస్తున్న క్రమాన్ని ఆసక్తి గా పర్యవేక్షిస్తున్నట్లుగా ఉన్నారు ఐతే ఇది ఒక సామాజిక కార్యక్రమం కావొచ్చా పనిలో శిక్షణ ఇవ్వడం లేదా చేనేత కళను ప్రోత్సహించే కార్యక్రమంగా భావించ్చని చాలామంది భావిస్తున్నారు .మరి కొందరు ఇది ఒక గ్రామీణ ప్రాంతంలో నిర్వహించే హస్త కళ ప్రదర్శన, శిక్షణ కార్యక్రమం లేదా కళ ప్రదర్శన భాగంగా ఉండొచ్చుని భావిస్తూన్నారు అసలు విషయం ఏమిటంటే నీలం ఎరుపు రంగులో ఉన్న ఆ యువతి తెలంగాణలోని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆమె దేవరుప్పుల మండలం లోని కోలుకొండ గ్రామం లో ఓ పద్మ శాలి కుటుంబం చేనేత మరమగ్గం ఉన్నాయని తెలుసు కొని స్వయం గా వెళ్ళి నేత కార్మికుని తో తెలుసుకొని హర్షం వ్యక్తం చేస్తూ ఆనందం లో మునిగిపోయారు గ్రామంలో మండలంలో ఇంకా ఎంతమంది చేనేత కార్మికులు ఉన్నారు అని తెలుసుకున్నారు.

నూలు ఎక్కడి నుండి ఎవరు సరఫరా చేస్తున్నారు ఎలా సరఫరా చేస్తున్నా రు మగ్గం పైన ఒక చీరను తయారు చేస్తే పెట్టుబడి పోను వస్తున్న లాభం గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సంద ర్భంగా ఈ ప్రాంతం నుంచి చేనేత చీరలు తమిళనాడులోని కంచి ప్రాంతానికి కూడా వెళ్తాయని కొందరు తెలియజేశారు

దాంతో ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేస్తూ స్థానికంగా కొడకండ్ల మండల కేంద్రంలో టెక్స్టైల్స్ పార్క్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని పార్క్ ఏర్పాటుతో మరిన్ని అద్భుతాలు సాధించవచ్చునని ఈ సందర్భంగా ఆమె వివరించారు

# వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే కేటీఆర్‌పై కేసులు

**కెటిఆర్ ఓ వ్యక్తి కాదు...ప్రజల పక్షాన శక్తి**

**18 నెలల్లో 14 కేసులు**

**పెట్టిన ఘనత రేవంత్‌ది**

**కేటీఆర్‌పై కేసులపై మండిపడ్డ హరీష్ రావు**

**స్వల్ప అస్వస్థతో ఆసుపత్రిలో చేరిన హరీష్**



**హైదరాబాద్,జూన్ 16 :** రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి 18 నెలల పాలనలో కేటీఆర్‌పై 14 కేసులు పెట్టారని ఆరోపించారు. కేటీఆర్ ఏసీబీ విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని.. మాట తప్పినందుకు రేవంత్‌రెడ్డిపై కేసు పెట్టాలన్నారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి మాట తప్పిన నిన్ను ఏం చేయాలి రేవంత్ రెడ్డి అని నిలదీశారు. కేటీఆర్ ఈ రాష్ట్ర గౌరవాన్ని పెంచే విధంగా.. భారతదేశంలో అనేక రాష్ట్రాలు ఈ ఫార్ములా రేసింగ్ కోసం పోటీపడుతుంటే తన శక్తియుక్తులను ఉపయోగించి హైదరాబాద్‌కు ఫార్ములా-ఈ రేసును తీసుకువచ్చారన్నారు. రేవంత్ రెడ్డి మాత్రం ఏ రాష్ట్రం కూడా అందాల పోటీలు నిర్వహించమని తేల్చిచెబితే.. తెలంగాణలో నిర్వహించి ఈ దేశ పరువు, రాష్ట్ర పరువు తీశాడని విమర్శించారు. అందరూ కావాలన్న ఈ కార్ రేసింగ్‌ను తెచ్చి రాష్ట్ర గౌరవం పెంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమని.. ఎవరూ ముందుకు రాని అందాల పోటీలు నిర్వహించి పరువు తీసింది రేవంత్ రెడ్డి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలి కాబట్టి కేటీఆర్‌పై తప్పుడు కేసులు పెట్టి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనలో తుమ్మినా, దగ్గినా కేసులు పెడుతున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కమీషన్లను ఎత్తిచూపితే కేసులు, లఘుచర్ల రైతులకు బేడీలేస్తే కేసులు, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని కేసులు పెట్టినా కేటీఆర్ ఒక వ్యక్తి కాదు శక్తి అని.. లక్షలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, కుటుంబ సభ్యుల అండ ఉన్న కేటీఆర్‌ని ముట్టుకుంటే భస్మం అయిపోతారు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీష్ రావు అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యం కారణంగా బేగంపేట సన్ షైన్ కిమ్స్ ఆసుపత్రిలో చేరారు. వైరల్ ఫీవర్ వలన ఆయన ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం. కేటీఆర్ ఏసీబీ విచారణ నేపథ్యంలో హరీష్ ఉదయం నుంచి సాయంత్రం వరకు తెలంగాణ భవన్‌లోనే ఉన్నారు. అక్కడే అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. దీంతో ఆయన్ని ఆస్పత్రికి తీసుకెళ్లారు.

# పబ్‌లపై ఎస్‌వోటీ పోలీసుల దాడులు

## ఇద్దరికి గంజాయి పాజిటివ్

**హైదరాబాద్, జూన్ 16:** తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా పోలీసులు మెరుపుదాడులు చేస్తున్నారు. తాజాగా కోకాపేట్‌లోని పబ్‌లో అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టారు ఎస్వోటీ పోలీసులు. డ్రగ్స్, గంజాయి వాడుతున్నట్లు సమాచారంతో ఎస్ఓటీ, నార్సింగి పోలీసులు సంయుక్తంగా పబ్‌లలో దాడులు నిర్వహించారు. కోకాపేటలోని రాబిట్ హెూల్, మై క్యూప్స్, గండిపేటలోని టస్కా పబ్‌లలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనుమానితులకు డ్రగ్స్ డిటెక్షన్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. దీంతో నార్సింగ్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల గచ్చిబౌలిలోని పలు పబ్బులపై కూడా ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఎల్ఎన్ టెర్మినల్ మాల్‌లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు. క్లబ్ రోగ్, ఫ్రాట్ హౌస్ పబ్‌లో దాడులు జరిపిన ఎస్‌వోటీ పోలీసులు.. డ్రగ్స్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ క్రమంలో మొత్తం నలుగురికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. గంజాయి పాజిటివ్ వచ్చిన వారిలో ఫ్రాట్ హౌ స్ పబ్ డీజే ప్లేయర్ శివ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే మాదాపూర్, కొండాపూర్‌లో పలు పబ్‌లపై జరిపిన దాడుల్లోనూ డ్రగ్స్ టెస్టులు నిర్వహించగా.. ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని తేలింది. మాదాపూర్ అఖాన్ పబ్‌లో ఒకరికి, కొండాపూర్ ఏ19 పబ్‌లో మరొకరికి గంజాయ్ పాజిటివ్ అని తేలడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక.. తెలంగాణను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. డ్రగ్స్‌తో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ యువత మాత్రం డ్రగ్స్ బారి నుంచి బయటకురాని పరిస్థితి. డ్రగ్స్ ఊబిలో చిక్కుకుని విలువైన జీవితాన్ని, భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేస్తోంది యువత. మరోవైపు విద్యార్థులు, యువతే లక్ష్యంగా డ్రగ్స్ మాఫియా ఈ దందాను నిర్వహిస్తోంది. సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు కూడా డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడుతున్న సందర్భాలు ఎన్నో. సెలబ్రెటీలను కూడా వదలకుండా పోలీసులు పట్టుకుంటున్నారు. అంతేకాకుండా రెస్టారెంట్లు, పబ్‌లు, హెటల్స్‌లలో తరచూ దాడులు చేస్తూ డ్రగ్స్ మాఫియా ఆగడాలను అరికట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట డ్రగ్స్, గంజాయి సరఫరా కొనసాగుతూనే ఉంది.

# జీహెచ్‌ఎంసీ కార్యాలయం వద్ద హైటెన్షన్

## సమస్యలపై అధికారులను నిలదీసేందుకు వచ్చిన బీజేపీ నేతలు

హైదరాబాద్, జూన్ 16: నగరంలోని జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. బల్దియా కార్యాలయం ముందు బీజేఎ ఆందోళనకు దిగింది. నగర సమస్యలపై అధికారులను నిలదీసేందుకు కమలం నేతలు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో జీహెచ్‌ఎంసీ ఆఫీస్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వీధిదీపాలు, రోడ్ల సమస్యతో పాటు డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలంటూ బీజేపీ నిరసనకు దిగింది. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. కమిషనర్ ఛాంబర్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్పొరేటర్లు, బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీజేపీ కార్పొరేటర్లకు మధ్య వాగ్వాదం చెలరేగింది. రామ్‌నగర్ కార్పోరేటర్లు గోడలు దూకి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు , బీజేపీ నేతలకు మధ్య తోపులాట జరిగింది. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను కలిసేందుకు వచ్చిన బీజేపీ కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జీహెచ్‌ఎంసీ ఆఫీస్ గేట్ ముందు కూర్చుని బీజేపీ నేతలు ఆందోళన చేస్తున్నారు. హైదరాబాద్‌లో వీధి దీపాలు, రోడ్లు సరిగా లేకపోవడం, నాలాల పూడిక తీయకపోవడం వంటి అనేక సమస్యలు నగర వాసులను వెంటాడుతున్నాయని, తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున బీజేపీ నేతలు జీహెచ్‌ఎంసీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను చెప్పేందుకు వస్తే గేట్లు మూసేసి రాకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరంగా చెబుతున్న హైదరాబాద్ ఇప్పుడు వీధి దీపాలు లేక అంధకారంలో ఉందన్నారు. వీధిదీపాలు లేని కారణంగా గల్లీల్లో, కాలనీల్లో గంజాయికి అడ్డాలుగా మారాయని తెలిపారు. యువత పక్కదారి పడుతోందని, మద్యం సేవించి మహిళలను ఇబ్బందిపెట్టే పరిస్థితి ఉందన్నారు. హైదరాబాద్‌లోనే ఇలా ఉంటే తెలంగాణ వ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉందో అంటూ ఆ పార్టీ నేతలు నిలదీశారు. తప్పకుండా బల్దియా కమిషనర్‌ను కలుస్తామని.. తమను లోపలికి పంపించకపోతే కమిషనర్ బయటకు వచ్చే వరకు ఇక్కడే ఉండి ఆందోళన చేస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు.



# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా నెంబర్ వన్

## నాల్గో స్థానంలో భారత్




వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 విజేత దక్షిణాఫ్రికా, 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ICC ట్రోఫీని గెలుచుకుంది. ఫైనల్‌లో గత ఛాంపియన్ ఆస్ట్రేలియాను దక్షిణాఫ్రికా 5 వికెట్ల తేడాతో ఓడించి చరిత్ర సృష్టించింది. ఇప్పుడు త్వరలో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్ ప్రారంభం కానుంది, దీనికి ముందు టెస్ట్ ఫార్మాట్‌లో తాజా ర్యాంకింగ్‌లను చూడవచ్చు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 రన్నరప్ ఆస్ట్రేలియా ప్రస్తుతం టెస్ట్ ర్యాంకింగ్‌లలో మొదటి స్థానంలో ఉంది, ప్రస్తుతం ఆ జట్టుకు 123 పాయింట్లు ఉన్నాయి. WTC 2025 ఛాంపియన్ దక్షిణాఫ్రికాకు ర్యాంకింగ్‌లలో ప్రయోజనం చేకూరింది, ఇది రెండో స్థానానికి చేరుకుంది, ఇప్పుడు ఆ జట్టు 114 పాయింట్లతో ఉంది. ఇంగ్లాండ్ 113 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. కొన్ని నెలల క్రితం వరకు భారత జట్టు టెస్ట్ ర్యాంకింగ్‌లలో అగ్రస్థానంలో ఉంది, అయితే న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో వరుస సిరీస్‌లలో ఓడిపోవడంతో నాల్గో స్థానానికి పడిపోయింది, ప్రస్తుతం 105 పాయింట్లు ఉన్నాయి. WTC 2021 విజేత న్యూజిలాండ్ ఐదో స్థానంలో, శ్రీలంక ఆరో స్థానంలో ఉన్నాయి. పాకిస్తాన్ ఏడో, వెస్టిండీస్ ఎనిమిదో, బంగ్లాదేశ్ తొమ్మిదో, ఐర్లాండ్ పదో స్థానంలో ఉన్నాయి. భారత్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్ ఇంగ్లాండ్‌తో సిరీస్‌తో ప్రారంభం కానుంది. భారత జట్టు 2025లో ఇంగ్లాండ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌లు ఆడనుంది. ఐసీసీ టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్ గురించి చెప్పాలంటే, ఈ ఫార్మాట్‌లో భారత్ అత్యుత్తమ బౌలర్. జస్ప్రీత్ బుమ్రా ఈ జాబితాలో నంబర్ వన్ స్థానంలో ఉన్నాడు. రవీంద్ర జడేజా కూడా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 10వ స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్ బౌలింగ్ విషయానికి వస్తే ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్ 10 బౌలర్లలో ఒక్క ఇంగ్లాండ్ ఆటగాడు కూడా లేడు.

# ఐర్లాండ్ బౌలర్లపై ఇవిన్ లూయిస్ విధ్వంసం



ఐర్లాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో వెస్టిండీస్ జట్టు 1-0 తేడాతో విజయం సాధించడంలో స్టార్ ఓపెనర్ ఇవిన్ లూయిస్ కీలక పాత్ర పోషించాడు. వర్షం కారణంగా మొదటి రెండు మ్యాచ్‌లు రద్దవగా, నిర్ణయాత్మక మూడో టీ20లో లూయిస్ బ్యాట్ ఝుళిపించి వెస్టిండీస్‌కు భారీ విజయాన్ని అందించాడు. జూన్ 15, 2025న బ్రెడీలో జరిగిన మూడో టీ20లో ఐర్లాండ్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, ఈ నిర్ణయం వెస్టిండీస్‌కు కలిసొచ్చింది. ఓపెనర్లు ఇవిన్ లూయిస్, కెప్టెన్ షాయ్ హెూప్ ఐర్లాండ్ బౌలర్లను ఉతికారేశారు. వీరిద్దరూ కేవలం 10.3 ఓవర్లలోనే 122 పరుగుల భారీ ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇవిన్ లూయిస్ కేవలం 44 బంతుల్లోనే 91 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 8 భారీ సిక్సర్లు ఉన్నాయి. షాయ్ హెూప్ కూడా 27 బంతుల్లో 51 పరుగులతో రాణించాడు. వీరిద్దరి వీరోచిత బ్యాటింగ్ ప్రదర్శనతో వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 256 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఇది టీ20ఐ చరిత్రలో వెస్టిండీస్ చేసిన రెండవ అత్యధిక స్కోరు కావడం విశేషం. కేసీ కార్టీ కూడా 22 బంతుల్లో అజేయంగా 49 పరుగులు చేసి జట్టు భారీ స్కోరుకు తోడ్పడ్డాడు. అనంతరం 257 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్, వెస్టిండీస్ బౌలర్ల ధాటికి తట్టుకోలేకపోయింది. ఐర్లాండ్ బ్యాటర్లు రోస్ అడైర్ (48), హ్యారీ టెక్టర్ (38) ఓమోస్తరుగా రాణించినా, మిగతా బ్యాటర్ల నుంచి సరైన సహకారం లభించలేదు. ఐర్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 194 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో వెస్టిండీస్ 62 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సిరీస్‌ను 1-0తో కైవసం చేసుకుంది. వెస్టిండీస్ తరపున ఆకేల్ హుస్సేన్ 3 వికెట్లు, జాసన్ హెూల్డర్ 2 వికెట్లు తీసి ఐర్లాండ్ బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. ఈ మ్యాచ్‌లో ఇవిన్ లూయిస్ ప్రదర్శన అతనికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును తెచ్చిపెట్టింది. గత ఇంగ్లాండ్ సిరీస్‌లో నిరాశపరిచిన వెస్టిండీస్ జట్టుకు ఈ సిరీస్ విజయం, ముఖ్యంగా లూయిస్ ప్రదర్శన ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఈ గెలుపు కరీబియన్లకు ఎంతో అవసరమని కెప్టెన్ షాయ్ హెూప్ పేర్కొన్నాడు. రాబోయే ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు ఇది మంచి సన్నాహంగా మారింది. ఐర్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను వెస్టిండీస్ గెలవడానికి ఎవిన్ లూయిస్ సహాయం చేశాడు. గత ఏడాది అక్టోబర్‌లో 1188 రోజుల తర్వాత అతను వన్డే క్రికెట్‌లోకి తిరిగి వచ్చాడు. సెంచరీ సాధించాడు, అలాగే సిరీస్ గెలిచేలా చేశాడు. అంతకు ముందు దాదాపు 3 సంవత్సరాలు లూయిస్ వన్డే జట్టుకు దూరంగా ఉన్నాడు. ఆనాడు పల్లెకెలెలో వర్షంతో ప్రభావితమైన ఆ మ్యాచ్‌లో ఆడటానికి అవకాశం వచ్చింది. వెస్టిండీస్ 22వ ఓవర్‌లోనే 195 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. ఆ వన్డేలో ఎవిన్ లూయిస్ 61 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 102 పరుగులు చేశాడు.

# భారత్, ఇంగ్లండ్ ట్రోఫీకి నా పేరు పెట్టకండి

### దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్



భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జూన్ 20 నుండి ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్‌లో జరగనున్న ఈ సిరీస్ కోసం టీం ఇండియా పూర్తి స్థాయిలో కసరత్తు చేస్తోంది. ఇంతలో, ఇండియా-ఇంగ్లాండ్ సిరీస్‌ను కొత్త పేరుతో తెరపైకి తీసుకురావడానికి బీసీసీఐ, ఈసీబీ సన్నాహాలు చేస్తున్నాయి. దీనిలో భాగంగా, ఇండో-ఇంగ్లాండ్ సిరీస్‌కు 'టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీ' అని పేరు పెట్టాలని నిర్ణయించారు. గతంలో, ఇంగ్లాండ్‌లో జరగనున్న ఈ ఇండియా-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌ను 'పటౌడీ ట్రోఫీ' అని పిలిచేవారు. పటౌడీ ట్రోఫీని మొదటిసారి 2007లో ఆడారు. భారత క్రికెట్ దిగ్గజాలు ఇఫ్తికార్ అలీ ఖాన్ పటౌడీ, మన్సూర్ అలీ ఖాన్ పటౌడీల గౌరవార్థం ఇండో-ఇంగ్లాండ్ సిరీస్ కోసం ట్రోఫీకి పటౌడీ అని పేరు పెట్టారు. ఇండియా-ఇంగ్లాండ్ సిరీస్ కోసం పటౌడీ పేరును సచిన్ టెండూల్కర్, జేమ్స్ ఆండర్సన్ పేరును ఉంచాలని %దీజజ×-జుజదీ% ఇప్పుడు నిర్ణయించింది. ఈ నిర్ణయం తర్వాత, సచిన్ టెండూల్కర్ దిగ్గజ క్రికెటర్ వారసత్వాన్ని కొనసాగించాలని %దీజజ×%కి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, సచిన్ టెండూల్కర్ బీసీసీఐ, ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు అధికారులతో మాట్లాడి, ఇండియా-ఇంగ్లాండ్ సిరీస్‌కు తన పేరు పెట్టవద్దని అభ్యర్థించారు. అలాగే, మునుపటి పటౌడీ ట్రోఫీని ఇండో-ఇంగ్లాండ్ సిరీస్‌లో కొనసాగించాలని కూడా ఆయన అభ్యర్థించారు.

ఇదిలా ఉండగా, గతంలో బీసీసీఐ కార్యదర్శిగా, ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అధ్యక్షుడిగా ఉన్న జై షాకు సచిన్ టెండూల్కర్ కూడా భారత్-ఇంగ్లాండ్ సిరీస్‌లో పటౌడీ వారసత్వాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై జే షా ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డుతో చర్చించారని, తదనుగుణంగా, ఇండో-ఇంగ్లాండ్ సిరీస్‌లో ఇచ్చే అవార్డుకు పటౌడీ పేరు పెట్టే అవకాశం ఉందని తెలిసింది. అంటే, ఇక్కడ టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీతో పాటు, ఒక అవార్డుకు పటౌడీ పేరు పెట్టనున్నారు. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే టెస్ట్ సిరీస్ కోసం కొత్త ట్రోఫీని జూన్ 14న ఆవిష్కరించాల్సి ఉంది. అయితే, అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తర్వాత ఈ కార్యక్రమం వాయిదా పడింది. ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం జూన్ 20కి ముందే జరిగే అవకాశం ఉంది.




# అక్టోబర్ 5న భారత్, పాకిస్తాన్ మ్యాచ్

### మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 షెడ్యూల్ విడుదల

మహిళల క్రికెట్ వన్డే ప్రపంచ కప్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. ఆపరేషన్ సిందూర్ తరువాత భారత్, పాక్ తొలిసారిగా తలపడనున్నాయి. కొలంబో వేదికగా భారత్, పాకిస్తాన్ మ్యాచ్ షెడ్యూల్ చేశారు. సెప్టెంబర్ 30 నుండి నవంబర్ 2 వరకు భారతదేశం, శ్రీలంక వేదికలలో మహిళల వన్డే వరల్డ్ కప్ జరగనుంది. 8 జట్లు పాల్గొనే ఈ టోర్నమెంట్ లో మొత్తం 31 మ్యాచ్‌లు ఆడతారు. వన్డే వరల్డ్ కప్ పూర్తి షెడ్యూల్ వివరాలు వెల్లడించారు. భారత్-పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ ఎప్పుడు జరుగుతుందో పూర్తి వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. ప్రతి మ్యాచ్ వేదిక మరియు సమయం వివరాలు ఇక్కడ ఉన్నాయి. మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 మొదటి మ్యాచ్ మంగళవారం, సెప్టెంబర్ 30న బెంగళూరులోని %వీ%. చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య భారత్, శ్రీలంక జట్లు తలపడనున్నాయి. హైబ్రిడ్ మోడల్‌లో జరిగే ఈ ఐసీసీ మెగా టోర్నమెంట్‌లో పాకిస్తాన్ క్రికెట్ జట్టు తమ అన్ని మ్యాచ్‌లను కొలంబోలోని %=% ప్రేమదాస స్టేడియంలో ఆడేలా ప్లాన్ చేశారు నిర్వాహకులు. ప్రపంచ కప్‌లో ఆతిథ్య భారత జట్టుతో పాటు ఆస్ట్రేలియా, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, శ్రీలంక జట్లు పాల్గొంటాయి. ఫార్మాట్ గురించి చెప్పాలంటే ఇది రౌండ్-రాబిన్ మెథడ్‌లో జరుగుతుంది. తర్వాత 2 సెమీ-ఫైనల్స్ ఉంటాయి. సెమీఫైనల్ విజేతలు ఫైనల్లో వరల్డ్ కప్ కోసం తలపడతారు. భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య మహిళల ప్రపంచ కప్ మ్యాచ్ అక్టోబర్ 5న జరగనుంది. శ్రీలంకలోని కొలంబోలోని %=%. ప్రేమదాస స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది.

### ప్రపంచ కప్‌లో భారత జట్టు షెడ్యూల్

సెప్టెంబర్ 30: భారత్ - శ్రీలంక - బెంగళూరు - మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 5: భారత్ - పాకిస్తాన్ - కొలంబో - మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 9: భారత్ - దక్షిణాఫ్రికా - వైజాగ్ - మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 12: భారత్ - ఆస్ట్రేలియా - వైజాగ్ - మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 19: భారత్ - ఇంగ్లాండ్ - ఇండోర్ - మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 23: భారత్ - న్యూజిలాండ్ - గౌహతి - మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 26: భారత్ - బంగ్లాదేశ్ - బెంగళూరు - మధ్యాహ్నం 3 గంటలకు

పాకిస్తాన్ మహిళల క్రికెట్ జట్టు ప్రపంచ కప్ సెమీఫైనల్‌కు చేరితే అక్టోబర్ 29న జరిగే మొదటి సెమీఫైనల్ మ్యాచ్ కొలంబోలో జరుగుతుంది. సెమీస్ గెలిచి పాక్ ఫైనల్ కనుక చేరితే ఫైనల్ కూడా అక్కడే జరుగుతుంది. పాకిస్తాన్ సెమీఫైనల్‌కు చేరకపోతే మొదటి సెమీఫైనల్ గౌహతిలో, ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో నిర్వహించేలా ప్లాన్ చేశారు.

# నా లక్ష్యం తిరిగి భారత జట్టులో ఆడటమే

### భారత క్రికెటర్ కరుణ్ నాయర్



భారత క్రికెటర్ కరుణ్ నాయర్ ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ భారత జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ జట్టులో ఆడే అవకాశం పొందాడు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ఇంటర్వ్యూలో రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఓ సంఘటనను అతడు పంచుకున్నాడు. తనను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అవమని ఓ ప్రముఖ క్రికెటర్ సూచించాడని అందులో చెప్పాడు. ఆర్థికంగా నమ్మకాన్నిచ్చే ఫ్రాంఛైజీ టీ20 లీగ్‌లు ఆడుకోమని తనకు సూచించాడని అందులో వివరించాడు. నాయర్ మాత్రం దేశవాళీల్లో రాణించి జాతీయజట్టులోకి తిరిగి ప్రవేశించాడు. ఈ నెల 20 నుంచి ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు భారత జట్టు తరపున ఎంపికయ్యాడు. నాకు ఇప్పటికీ గుర్తుంది. ఓ ప్రముఖ భారత క్రికెటర్ రెండు సంవత్సరాల క్రితం నాకు ఫోన్ చేశాడు. నన్ను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోమన్నాడు. ఆర్థికంగా నమ్మకం కోసం విదేశీ టీ20 లీగుల్లో ఆడమని సూచించాడు. అతడు చెప్పినట్లు చేయడం సులువే. కానీ నా లక్ష్యం తిరిగి భారత జట్టులో ఆడటమే. ఈ సంఘటన రెండేళ్ల క్రితం జరిగింది. కానీ ఇప్పుడు నేను టీమ్ ఇండియాలో చోటు దక్కించుకున్నాను" అని ఇంటర్వ్యూలో కరుణ్ నాయర్ అన్నాడు. అతడు ప్రస్తుతం మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. తాజాగా ఇంగ్లాండ్ లయన్స్‌తో ఇండియా ఏ జట్టుతో తలపడినా అనధికారిక టెస్ట్ మ్యాచ్?లో అతడు అద్భుతంగా బ్యాటింగ్ చేసి డబుల్ సెంచరీ సాధించాడు. ప్రస్తుత భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్ కూడా కరుణ్ నాయర్‌కు మద్దతుగా నిలుస్తున్నాడు.



# అందాలు ఆరబోస్తున్న కన్నప్ప హీరోయిన్

టాలీవుడ్‌ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. కొత్త హీరోయిన్స్ చాలా మంది తన అందంతో నటనతో ఆకట్టుకుంటున్నారు. అలా టాలీవుడ్ కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలతో తన కెరీర్ ను ప్రారంభించింది. అందాల భామ ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. మంచు విష్ణు తెరకెక్కిస్తున్న కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు. కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.



# మంచులక్ష్మి ఎకిపారేస్తున్న నెటిజన్లు

మోహన్ బాబు ముద్దులు కూతరు మంచు లక్ష్మీ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. హోస్ట్‌గా కెరీర్ తొలినాళ్లలో అదరగొట్టిన మంచు లక్ష్మీ ఆ తర్వాత నటిగా మారింది. వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ ప్రేక్షకులని మెప్పిస్తుంది. ఇదే క్రమంలో హనీరోజ్ మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ తో కలిసి ఓ సినిమా చేసింది మంచు లక్ష్మీ. ఆ సినిమా పేరు మాన్‌స్టర్. ఈ సినిమా సస్పెన్స్ థ్రిల్లర్ గా తెరకెక్కింది. ఈ సినిమాలో మంచు లక్ష్మీ కీలక పాత్ర పోషించింది. అలాగే ఈ సినిమాలో మంచు లక్ష్మీ,హనీరోజ్ లెస్బియన్స్ గా నటించారు. అంతే కాదు ఈ సినిమాలో లక్ష్మీ మంచు, హనీ రోజ్ డీప్ లిప్ కిస్ కూడా ఉంది. ఈ మూవీ క్లైమాక్స్ సీన్ లో లక్ష్మీ మంచు, హనీ రోజ్ లిప్ లాక్ సీన్ ఉండగా, ఇంటిమేట్ సీన్స్ లో ఈ ఇద్దరు రెచ్చిపోయి నటించారు. సినిమా వచ్చి చాలా రోజులే అయినా మరోసారి యూట్యూబ్‌లో ఈ మూవీ సీన్స్ వైరల్ అవుతున్నాయి. ఇక ఇదిలా ఉంటే కరణ్ జోహార్ హోస్ట్ చేస్తూ నిర్మిస్తున్న ఇండియన్ వర్షెన్ ది ట్రైటర్స్ లో మంచు లక్ష్మీ కీలక పాత్రలో కనిపిస్తుంది. ఉల్లు ఫ్లాట్ ఫామ్ బోల్డ్ స్టార్స్ కూడా ఇందులో పాల్గొంటున్నారు. అయితే తాజాగా మంచు లక్ష్మీ ఎంట్రీకి సంబంధించిన ఎపిసోడ్ స్ట్రీమ్ కాగా, అందులో ఓ కంటెస్టెంట్‌తో మంచు లక్ష్మీ గొడవపడింది. రామాయణంలో రాముడు నీటిలో చూస్తూ పైన ఉన్న చేపని విల్లుతో కొట్టాడని వాదనకి దిగింది. దీంతో ఎవరు ఈమె? ఏం మాట్లాడుతుంది అంటూ నార్త్ ఇండియన్స్ మంచు లక్ష్మీకి సంబంధించిన క్లిప్పింగ్‌ని సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ చేస్తున్నారు. ఈవిడ మహాభారత కథని రామాయణంగా మార్చిందని ట్రోల్ చేస్తున్నారు. ఈ వీడియోలో మంచు లక్ష్మీని చూసిన తెలుగోళ్లు కూడా తెగ తిట్టేస్తున్నారు. ఆ అవతారం ఏంది? ఆ కథేంది? పరువు తీస్తున్నావు కదా అంటూ తిట్టిపోస్తున్నారు.



# డబుల్ డోస్

వెకేషన్‌లో ఫొటోలు షేర్ చేసిన సురేఖావాణి. సుప్రీత

ప్రముఖ క్యారెక్టర్ యాక్టర్ సురేఖా వాణి, అమె ముద్దుల తనయ సుప్రీత మరోమారు సోషల్ మీడియా దుమ్ము దులిపేస్తున్నారు. రీసెంట్‌గా.. ఇద్దరు కలిసి వెకేషన్ వెళ్లిన వారు అక్కడ సరదాగా గడుపుతూ, ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. ఈ క్రమంలో తమ డ్రెస్సింగ్ స్టైల్‌లో హాట్ నెస్ పెంచి వీక్షకులకు అదిరే ట్రీట్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు తమ ఇన్ స్టాలో షేర్ చేయడంతో చూసిన వారంతా వారి గ్లామర్‌కు ఫిదా అవుతున్నారు. ఈ దృశ్యాలు తిలకించిన ఫాలోవర్లంతా సరిపోయారు ఇద్దరు.. సాగుతుంది మీకలాగా అంటూ సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలోని బామ డైలాగును వీరిద్దరికి అన్వయిస్తూ కామెంట్లు చేస్తునే ఒకటికి రెండు మార్లు ఆ చిత్రాలు చూసేస్తున్నారు. ప్రస్తుతం వీరి వీడియో, ఫొటోలు సామజిక మాధ్యమాల్లో బాగా ట్రెండ్ అవుతున్నాయి. వయస్సుకు సంధం లేకుండా చాలా మంది వారి ఫొటోలకు లైక్‌లు కొడుతూ మీరిలాగే కలకాలం హ్యాపీగా ఉండాలని కోరుకుంటున్నారు.

# లండన్‌లో జాన్వీ అందాల విందు

ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.



# న్యూలుక్‌తో అలరిస్తున్న శివానీ

ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.





# పవన్ కల్యాణ్‌కు డైరెక్ట్ చేయాలని ఉంది : ధనుష్

హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాల షూటింగ్ పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం చేస్తున్నాడు. అయితే పవన్ కళ్యాణ్‌ని డైరెక్ట్ చేయాలనే కోరిక తనకి ఉందని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన కుబేర సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో తమిళ స్టార్ హీరో ధనుష్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తెలుగులో నాకు డైరెక్షన్ చేసే అవకాశం వస్తే, పవన్ కళ్యాణ్ సార్‌ను డైరెక్ట్ చేయాలనుంది అని ధనుష్ చెప్పగానే, ఆడిటోరియం మొత్తమూ ఉర్రూతలూగింది. అభిమానులు ఈలలు, కేకలతో జోరుగా స్పందించారు. పవన్ కళ్యాణ్ పట్ల తన అభిమానాన్ని ధనుష్ ఇప్పటికే ఎన్నోసార్లు వ్యక్తం చేశారు. గతంలోనూ "తెలుగులో నాకు ఇష్టమైన హీరో పవన్ కళ్యాణ్" అని చెప్పిన ధనుష్, ఇప్పుడు మరో అడుగు ముందుకేసి, ఆయనని నేను డైరెక్ట్ చేయాలనుకుంటున్నా అని చెప్పడం అభిమానుల్లో ఆనందం నింపింది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న కుబేర సినిమాలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన్నా, నాగార్జున కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. ధనుష్ తెలిపారు. ఇక ధనుష్ నటిస్తున్న కుబేర విజయవంతమైతే, ధనుష్ నుంచి మరిన్ని తెలుగు సినిమాలు రావడం ఖాయం అనే నమ్మకం అభిమానుల్లో నెలకొంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463